నీది అయినది
నిన్ను ఎప్పటికీ
వీడదు
నీది కానిది
ఎప్పటికీ
నీకు దొరకదు


# DD9 వార్త

తెలుగు దినపత్రిక





## పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి: బీజేపీ డిమాండ్


సంపుటి : 02 సంచిక : 228 | హైదరాబాద్, ఏప్రిల్, బుధవారం 08, 2026 | పేజీలు : 06 వెల : 3.00


# పాలనలో విజయన్ విఫలం



- కేరళ సీఎంపై రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు
- పినరయి విజయన్‌పై తీవ్ర ఆగ్రహం
- ఆరోపణలపై బహిరంగ చర్చకు సవాల్
- కేరళ ప్రభుత్వ పనితీరుపై ఘాటు వ్యాఖ్యలు
- యువత విదేశాలకు వలస వెళ్తోందన్న ఆరోపణ
- ఉపాధి అవకాశాల లేమిపై ఆగ్రహం
- తెలంగాణ అభివృద్ధిని ఆదర్శంగా చూపిన రేవంత్
- యూడీఎఫ్ విజయం ఖాయమన్న అంచనా
- మోడీ–విజయన్ సంబంధాలపై సందేహాలు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కేరళ రాజకీయాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సరైన అవకాశాలు లేకపోవడంతో యువత పెద్ద ఎత్తున విదేశాలకు వలస వెళ్తోందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేరళలో ప్రస్తుతం యువత కంటే వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని అన్నారు. విద్యావంతులు, నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో అవకాశాలు లేక ఇతర దేశాలకు వెళ్లడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అయితే అలాంటి పరిస్థితి తెలంగాణలో రానీయబోమని, యువతకు రాష్ట్రంలోనే ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.తెలంగాణలో అమలు చేస్తున్న ..మిగతా 2లో

## అభివృద్ధి, అవినీతిలో మీ రాష్ట్రం స్థానమెంత?



- రేవంత్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చిన కేరళ సీఎం విజయన్
- ఇద్దరు సీఎంల మధ్య ముదురుతున్న మాటల యుద్ధం
- సోషల్ మీడియా వేదికగా తీవ్ర రాజకీయ వాగ్వాదం
- వ్యక్తిగత విమర్శలు చేయొద్దని రేవంత్‌కు విజయన్ సూచన
- అభివృద్ధి సూచీల్లో కేరళ అగ్రస్థానం అంటూ వివరాలు
- అవినీతి అంశంలో తెలంగాణపై కౌంటర్
- పేదరిక నిర్మూలనలో కేరళ సాధించిన విజయాల వివరణ
- ఐటీ, పారిశ్రామిక రంగాల్లో పురోగతిపై స్పష్టీకరణ
- కేంద్ర విధానాలపై పోరాటం కొనసాగుతోందని స్పష్టం
- కాంగ్రెస్, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు గుప్పించిన విజయన్

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

కేరళ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరుగుతున్న రాజకీయ వాగ్వాదం మరింత ముదురుతోంది. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బహిరంగ లేఖ విడుదల చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ లేఖలో ఆయన కేవలం ప్రతివాదం మాత్రమే కాకుండా, కేరళ ప్రభుత్వ పనితీరు, ..మిగతా 2లో

## రాష్ట్రంలో నిర్బంధ పాలన పోలీస్ రాజ్యం నడుస్తోంది

- బీఆర్ఎస్ పర్యటనను అడ్డుకున్న పోలీసులు
- అరెస్టులపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం
- రైతుల పక్షాన పోరాడతామని హెచ్చరిక
- రైతుల సమావేశాన్ని అడ్డుకున్నారన్న ఆరోపణలు
- వలస కార్మికుల్లా రైతులను భయపెడుతున్నారని ఆగ్రహం
- బలహీన వర్గాల భూములపై ప్రభుత్వ చర్యలపై విమర్శలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలపై ఘాటు వ్యాఖ్యలు
- వేల ఎకరాల భూముల స్వాధీనంపై ఆరోపణలు
- వికారాబాద్ జిల్లాలో పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు
- భూములు తిరిగివ్వకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

పరిగి నియోజకవర్గంలో భూముల స్వాధీనం అంశం రాజకీయంగా వేడెక్కుతున్న నేపథ్యంలో ప్రతిపక్షం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రభుత్వ చర్యలను ..మిగతా 2లో

## తమకు అరెస్టులు కొత్త కాదు

- బీఆర్ఎస్ నేతల అరెస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- పరిగి భూసేకరణ బాధితులకు మద్దతు తెలపడం నేరమా? అని ప్రశ్నించిన కేటీఆర్
- టి. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి తదితర నేతల నిర్బంధంపై ఆగ్రహం
- కాంగ్రెస్ చర్యలను "పిరికిపంద చర్యలు"గా అభివర్ణించిన కేటీఆర్
- రైతుల తరపున పోరాడుతున్న నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని వ్యాఖ్య




**హైదరాబాద్, (డిడి9 వార్త):**

పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ ..మిగతా 2లో




# మా దాడులు ఆగవు

### హర్మూజ్‌పై ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ స్పందన

- ఒక రాత్రిలో ఇరాన్‌ను తుడిచిపెడతానన్న ట్రంప్ బెదిరింపులు ప్రభావితం చేయవన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికాలపై సైనిక దాడులు
- ఐఆర్‌జీసీ కీలక ప్రాంతాలను ధ్వంసం
- అమెరికా వైమానిక సైన్యం పై ట్రంప్ సంతృప్తి
- మిత్రదేశాలపై ట్రంప్ అసంతృప్తి
- సహకారం అందించని దేశాలపై విమర్శ
- ఒప్పందం కుదరకపోతే దాడులు తీవ్రం
- అమెరికా రక్షణ కార్యదర్శి హెచ్చరిక
- పశ్చిమాసియాలో తీవ్రమవుతున్న ఉద్రిక్తత



**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్మూజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌ను "ఒక రాత్రిలోనే తుడిచిపెడతామని" ..మిగతా 2లో

## చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం

- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్ర హెచ్చరికలు
- అసోం ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బీజేపీ
- కాంగ్రెస్ పార్టీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- హస్తం ఓటు బ్యాంకు రాజకీయాలంటూ విసుర్లు
- సీఏఏపై విపక్షాల వైఖరిపై ప్రశ్నలు
- ఖర్గే వ్యాఖ్యలపై అమిత్ షా ఆగ్రహం
- రాహుల్ గాంధీపై వ్యక్తిగత విమర్శలు
- బెంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా
- అసోం ఎన్నికలపై రాజకీయ ఉద్రిక్తతలు

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

అసోం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేగంగా సాగుతున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అసోంను అక్రమ చొరబాటుదారుల కేంద్రంగా మారనివ్వబోమని స్పష్టం చేస్తూ, బీజేపీ అధికారంలోకి వస్తే ..మిగతా 2లో



## వలస కార్మికులకు కేంద్రం ఊరట

- 5 కిలోల గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు దేశవ్యాప్తంగా
- కొత్త మార్గదర్శకాలు విడుదల
- వలస కార్మికుల కోసం ప్రత్యేక నిర్ణయం
- రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు
- మార్కెట్ ధరలకే చిన్న సిలిండర్లు
- సరఫరాలో అంతరాయం లేదన్న కేంద్రం
- ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి
- బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు

